కర్నూలు | నంద్యాల
వార్త
1 అక్టోబరు, 2023 ఆదివారం పేజీలు 4

# నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అన్యాయం

## - దున్నపోతులతో నిరసన తెలిపిన టిడిపి నేతలు



**కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అన్యాయమని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా టీజి భరత్ అధ్వర్యంలో నగరంలోని ధర్నాచౌక్‌లో రిలేనిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం నిరాహా రదీక్ష శిబిరానికి దున్నపోతులను తీసుకువచ్చి వినూత్నరీతిలో నిరసన తెలిపారు. దీక్షలో 43,44,45,46,47,48 వార్డుల నేతలు, బిసిసెల్, క్రిస్టియన్‌సెల్ మహిళా విభాగపు, వివిధ ప్రతిభావంతుల విభాగం నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా టీజి మాట్లాడుతూ చంద్రబాబును ఎలాంటి అధారాలు లేకుండా అరెస్టు చేయడం అన్యాయమన్నారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతున్నట్లు చెప్పారు. ఈదీక్ష శిబిరానికి చంద్రబాబునాయుడు,జూనియర్ ఎంఎస్ నాయుడులు వచ్చి సంఘీభావం తెలిపారు. ప్రజలందరు అలోచించి ఎన్నికల సమయంలో సరైన నాయకుడిని ఎను న్నకోవాలని కోరారు. అనంతరం కళాకారులు ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరు చంద్రబాబు అక్రమ అరెస్టుపై నాటకం వేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాగరాజుయాదవ్,ఎస్ వలి, పాల్‌రాజ్, మనూస్సర్, అలీఖాన్, సంజీవలక్ష్మి,రాజశేఖర్‌రెడ్డి, సుంకన్న, రాజ్యలక్ష్మి, సరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైసీపీ గతితప్పిన పాలన చేస్తోంది...

- ప్రజల దృష్టిని మళ్లించడానికే అక్రమ కేసులు
- వైసీపీ ప్రభుత్వం బాబు పిక్కమీద వెంట్రుక పీకలేరు...
- స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఒక్కరూపాయ అవినీతి జరగలేదు..
- మాసోదరి భువనేశ్వరీ అక్టోబరు 2న నిరాహారదీక్ష చేస్తుంది
- నందమూరి బాలకృష్ణ ఘాటైన వ్యాఖ్యాలు
- నంద్యాల్లో పొలిటికల్ యాక్షన్ కమిటీలో నిర్ణయాలు



**నంద్యాల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గత 20 రోజుల క్రితం ఎక్కడైతే సిఐడి అధికారులు అరెస్టు చేశారో అక్కడే శనివారం రాష్ట్రస్థాయి పొలిటికల్ కమిటీ ప్రత్యేకంగా సమావేశం అయింది. ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు,నందమూరి బాలకృష్ణ, యనమల రామకృష్ణుడు, బిసి జనార్ధన్‌రెడ్డి, రామనాయుడు, నక్క ఆనందబాబు, కొల్లు రవీంధ్ర, వంగలపూడి అనిత, షరిఫ్, పయ్యావుల కేశవ్, కాల్వ శ్రీనివాసులు, నారా లోకేష్, బీద రవిచంద్రయాదవ్, చింతకాయల అయ్యన్నపాత్రుడులు ఉన్నారు. వీరిలో నారా లోకేష్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. బీద రవిచంద్రయాదవ్, అయ్యన్నపాత్రుడు హాజరుకాకపోవడం విశేషం. సమావేశం అనంతరం హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ అరెస్టులకు అదిరేది లేదు, బేదిరేదిలేదన్నారు. నంద్యాలకు చేరుకున్న బాలకృష్ణకు టిడిపి నాయకులు, జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసీపీ గతి తప్పిన పాలన చేస్తుందన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిక్కమీద వెంట్రుక పీకలేరని ఘాటైన వ్యాఖ్యాలు బాలకృష్ణ పేర్కొనడం విశేషం. స్కిల్ డెవలప్‌మెంటు కేసులో ఒక్కరూపాయ అవినీతి లేకపోయినా అక్రమ కేసు పెట్టారని అరోపించారు. జగన్‌రెడ్డి దోపిడితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇసుక, మద్యం, దోపిడితో పాటు అన్నిరకాల బాదుడే బాదుడు ప్రజలపై పెనుభారం మోపుతున్నారన్నారు. చంద్రబాబు, లోకేష్ చేపట్టిన యాత్రలకు ప్రజలు బ్రహ్మరథం పట్టడం వైసీపీ ప్రభుత్వానికి కంటిమీద కునుకులేకుండా పోయిందన్నారు. మా సోదరి భువనేశ్వరీ అక్టోబరు 2న గాంధీ జయంతి నాడు నిరాహారదీక్ష చేస్తుందని సమాచారం ఇచ్చిందన్నారు. జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ చేపట్టె వారహి యాత్రకు టిడిపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. చంద్రబాబు అరెస్టు తరువాత రాష్టంలో కొంతమంది తట్టుకోలేక గుండె అగి చనిపోయిన కుటుంబాలకు వ్యక్తిగతంగా పరామార్శించి వ్యక్తిపరంగా, పార్టీ పరంగా సానుభూతి తెలిపి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కేసులకు ఏవరు భయపడే ప్రసక్తిలేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని పేర్కొన్నారు. దసరా పండుగకు టిడిపి భవిష్యత్తు ప్రణాళిక ప్రకటిస్తామన్నారు. టిడిపి జనసేన యాక్షన్ కమిటీ వేసి రెండు పార్టీల నుంచి ప్రభుత్వంపై పోరాటాలు చేసేందుకు సిద్ధం అవుతామన్నారు. పాత్రికేయులపై దాడులు, పోలీసులకు టిఏ, డిఏ కట్‌చేశారని వీక్లి అఫ్‌లు లేవని, అలవెన్స్‌లు కూడ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఉద్యోగుల సమస్యలు ఎన్నిచెప్పినా తక్కువే అన్నారు. ఉద్యోగులు, ప్రజలు రోడ్లపైకి రావడం సమయం అసన్నమయిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి,మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, ఎవి సుబ్బారెడ్డి, ప్రముఖ న్యాయవాదులు తాతిరెడ్డి తులసిరెడ్డి, వెదుర్ల రామచంద్రారావు, ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్, ఫ్లోర్ లీడర్ మాబువలి, టిడిపి కౌన్సిలర్లు నాగార్జున, జైనాబి, శ్రీదేవితో పాటు పలువురు పాల్గొన్నారు.

## చంద్రబాబు తప్పుచేశాడు....జైల్లో పెట్టారు

- అబ్బాకొడుకులు కలిసి రాష్ట్రాన్ని దోపిడి
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



2లో

**నంద్యాల క్రైం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్‌డెవలప్‌మెం టు కుంభకోణంలో ఇరుక్కుపోయి కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని పాణ్యం శాసన సభ్యుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అరోపించారు. 14 సంవత్సరాల తెదేపా పాలనలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా లోకేష్ అవినీతి కుంభకోణంలో కూరుకుపోయారని ఎమె ౖల్యే అరోపించారు. శనివారం నంద్యాల పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం బాబు మోకాలి వెంట్రుక కూడ పీకలేరని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అనడం ఏవని వెంట్రుక ఏవడు పీకుతాడో రాబోయే ఎన్నికల్లో తేల్చుకుందామని కాటసాని సవాల్ విసిరారు. రాష్ట్రంలో వైసీపీ పాలన గతి తప్పిందని ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అవినీతి అక్రమానికి పాల్పడ్డారని అరోపిం చారు. తెదేపాకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని సూచించారు. నీరుచెట్టు కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్‌లు అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్లరూపాయల ప్రజాధనాన్ని దోపిడికి పాల్పడ్డారని అరోపించారు.



గిరిజన తాండాలో ఉన్న గిరిజనులు నాటు సారా తరలిస్తున్నారన్న అనుమానంతో సెబ్ పోలీసులు వెంబడించారు. వారిని చూసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న గిరిజనులు మరింత వేగంగా వెళ్లారు. ఈ క్రమంలో సెబ్ పోలీసుల జీపు తగలడంతో గాయపడ్డారు. ఒకరు కోలుకోగా మరొకరు కోలుకోలేక మృతి చెందారు. వేగంగా వెళుతూ తమ జీపు ముందు వైపు బైక్‌తో ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. ఆ మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయించారు. అయితే పోలీసులే ఉద్దేశ్యపూర్వకంగా జీపుతో గుద్ది చంపారని బాధితులు చెబుతున్నారు. ఈ కేసులో మృతుడు ఆస్పత్రిలో చికిత్సపొందుతుండగా పోలీసులు ఎందుకు వాంగ్మూలం నమోదు చేయలేదని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. సెబ్ పోలీసుల దురాగతాన్ని సివిల్ పోలీసులు కప్పిపుచ్చి గిరిజనులకు అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారంటున్నారు. ఈ కేసులో పోలీసుల వాదన బాధితుల వాదన పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. కాగా బాధితులు మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించే యోచనలో ఉన్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని గిరిజన సంఘాలు ఆందోళనకు దిగాయి. తమకు న్యాయం చేయాలంటూ కర్నూలు నగరంలోని జనరల్ ఆస్పత్రి పోస్ట్‌మార్టం గది వద్ద బాధితులతో కలిసి ఆందోళన చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.

**కర్నూలు, ప్రభాతవార్త :**

• వివరాలు 2లో

- పారిపోతున్న నిందితునిపై సెబ్ పోలీసుల అరాచకం
- గాయపడిన ఇద్దరిపై కేసు నమోదు చేయించిన పోలీసులు
- పారిపోతూ తమ జీపును ఢీకొట్టారని పోలీస్ వాదన
- పోలీసులపై హత్య కేసు నమోదు చేయాలని బాధితుల డిమాండ్
- పోస్టుమార్టం గది వద్ద ఆందోళన గిరిజన సంఘాల మద్దతు

# పోలీసు జీపుతో.. గుద్ది చంపారు..?



## ఏసిబి వలలో.. విఆర్వో,జూనియర్ అసిస్టెంట్



**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెబంర్ 30 ప్రభాతవార్త:** "ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా..అవినీతి శాఖ దాడులు జరుపుతున్నా అవినీతి అధికారులు ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ కొందరు ఉద్యోగులు తమ చేతివాటాన్ని మార్చుకోలేకపోతున్నారు. సులభంగా సంపాదించాలనే అత్యాశతో రకరకాల అక్రమ మార్గాలతో ప్రజల్ని ముప్పు తిప్పలు పెడుతూ తమ అవినీతి సామ్రాజ్యాన్ని నలువైపులా విస్తరించుకుంటున్నారు. ఎప్పటికప్పుడు ఏసిబి అధికారులు పలు మండలాల్లో దాడులు నిర్వహించి పలువురు అక్రమార్కులను పట్టుకున్నా అవినీతికి అలవాటుపడ్డ కొందరు ఉద్యోగుల్లో ఏమాత్రం మార్పు రావడం లేదు. ఫలితంగా సామాన్య ప్రజలకు కష్టాలు, తిప్పలు తప్పడం లేదని చెప్పవచ్చు. అంతులేని అవినీతి చిట్టా..అడుగడుగునా అక్రమార్కులే..కోట్లకు పడగలెత్తుతున్న అవినీతి అధికారులు..రాష్ట్ర ప్రభుత్వం అవినీతి

# వైద్యరంగంలో దేశానికే ఆదర్శం ఏపి..!

- ప్రజల ఆరోగ్యమే..జగనన్న లక్ష్యం..
- నవరత్నాల ద్వారా అన్ని రంగాలకు ప్రయోజనం
- అన్ని పార్టీలు ఏకమైన జగన్ గెలుపును ఆపలేరు
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

2లో



**ఆస్పరి,సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** వైద్య, విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీర్చిదిద్దారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నా రు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ మూలింటి రాధమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి జయరాం ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్‌క ట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన చికిత్స రూములను పరిశీలించి చికిత్స కోసం వచ్చిన వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా మంత్రి జయరాం డాక్టర్లతో వైద్య పరీక్షలు నిర్వహించుకుని బిపి చెక్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రా ష్ట్ర ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్ట డం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రజా ఆరోగ్య రంగంలో జగనన్న సురక్ష పాత్ర,జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. రాష్ట్రంలో 1.42కోట్ల కుటుంబాలకు సంజీవని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఆయా కుటుంబాలకు ఏదైనా అనారోగ్యం వస్తే రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం చేయిస్తారన్నారు. నవరత్నాల ద్వారా అన్నిరంగాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అమ్మఒడి ద్వారా విద్యార్థులకు,చేయూత ద్వారా మహిళలకు లబ్ది చేకూరుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష అద్భుతమైన పథకమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 76సం॥లైనా ఏ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మేలు చేసింది లేదన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని పని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్నారన్నారు. రాష్ట్రంలో 5కోట్ల జనాభాకు సంక్షేమ పథకాలు అందించడమేకాకుండ అభివృద్ధి పనులు, నాడు-నేడు,విద్యాకానుక,దీవెన,అమ్మఒడి తదితర పథకాలు అందిసున్నారన్నారు. చంద్రబాబునాయు డు 40ఏళ్ల రాజకీయంలో 14సం॥లు ముఖ్యమం త్రిగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబు 40ఏళ్ల రాజకీయ అను భవం ఉందని చెప్పుకోవడం తప్ప రాష్ట్ర ప్రజల మే లు కోరిందేమీ లేదన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ప్రజల కోసం పార్టీ పెట్టారా..చంద్రబా బునాయుడు

# ఆర్అండ్‌బి స్థలాల్లో అక్రమ కట్టడాలు



అక్రమంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సు

**కోడుమూరు,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో పాతబస్టాండు నుంచి శ్రీరాములు దేవాలయం వరకు రోడ్డు ఇరువైపుల ఉన్న సర్వే నెంబర్లు 160,163,164 కింద ఉన్న ఆర్అండ్‌బి స్థలాలను కబ్జాలు చేసి వాటిల్లో ఏళ్ల తరపడి అక్రమంగా ధుఖాణా సముదాయాలను నిర్మించిన వాటిపై అధికారుల సర్వేలతో గుట్టురట్టైంది. ఇక్కడ అడ్డదిడ్డంగా అక్రమంగా నిర్మించిన కట్టడాల వల్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రం కావడంతో ఈ సమస్యపై శనివారం స్థానిక అధికారులు, స్థానిక వైసీపీ నాయకులు ప్రభుత్వ స్థలాలపై సర్వే చేసేందుకు శ్రీకారం చుట్టారు. ముందుగా పాతబస్టాండు దగ్గర నుంచి శ్రీరాముల దేవాయలం వరకు ఉన్న రహదారులపై కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, స్థానిక రెవెన్యూ సర్వేయర్,ఆర్అండ్‌బి అధికారులతో కలిసి పూర్తి స్థాయిలో సర్వే చేయించారు. ఈ సర్వేల్లో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలు వెలసాయన్న నిజం బయట పడడంతో స్థానిక ప్రజలకు చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్మాణాలకు ముందుగా స్థానిక గ్రామ పంచాయతీ అధికారుల అనుమతులు ఇవ్వడం గమనార్హం. కాగా ఈ నిర్మాణాలకు అప్పుడున్న పంచాయతీ పాలక వర్గం ప్రభుత్వ స్థలాలకు తీర్మాణాలు ఇవ్వడం కొసమేరుపు. ఎంతో విలువైన ప్రభుత్వ స్థలాలల్లో స్థానిక అధికారుల అనుమతులతో నిర్మించుకున్న షాపింగ్ కాంప్లెక్సులతో కబ్జాదారులు ఏళ్ల తరపడి నుంచి వాటి ద్వారా ప్రతి నెల లక్షలాధి రూపాయలను దండుకోవడమే గాక ఆ స్థలాల్లో నిర్మించిన ఆస్థులు నేడు కోట్లకు పడగలెత్తాయి.

- అధికారుల సర్వేతో కబ్జాల గుట్టు రట్టు
- నిర్మాణాలకు పంచాయతీ అధికారుల అనుమతి



సర్వేలో పాల్గొన్న అధికారులు

2లో

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

### -ప్రణాళిక సరిగా లేదన్న కలెక్టర్

**నందికొట్కూరు,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ పరిశీలించి ముందస్తు ప్రణాళిక సరిగా లేదన్నారు. పరీక్షల నిమిత్తం వందల సంఖ్యలో ప్రజలు బారులు ఉండడంతో కలెక్టర్ వారితో మాట్లాడుతు అందరికి వైద్యం అందుతుందని ఏడు రకాల వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని పరీక్షలు చేయించుకొని మందులు తీసుకోవాలన్నారు. ప్రతి చికిత్స కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. వైద్యం కోసం వచ్చిన ప్రజలు ఎండలో నిలబడి ఉండడం చూచిన కలెకర్టర్ నీడను ఏర్పాటు చేయాలన్నారు. ఎఎన్ఎం,ఆశా వర్కర్లు, ఇంటింటికి తిరిగి రక్త పరీక్షలు ఎందుకు చేయలేదని ఇప్పుడు చేయడం ఏంటని వైద్యులు కూడ తక్కువ ఉన్నారని, అదనంగా పిలుచుకోవాలని సూచించారు. మందుల పంపిణిని సక్రమంగా జరగాలన్నారు. ఆరోగ్య సురక్ష వద్ద ఐసిడిఎస్ ప్రాజెక్టు వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్ళను పరిశీలించారు. అనంతరం జగనన్న కాలనీలో పర్యటించి పనులు వేగవంతంగా అన్ని వసతులతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, నంద్యాల జిల్లా వైద్యాధికారి డా.వెంకరటమణ, మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్, ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# దున్నపోతుపై ముఖ్యమంత్రి ఫోటోతో ఊరేగింపు..!



2లో

:- గాడిదలు,బర్రెలు,కుక్కలకు మంత్రుల ఫోటోలతో తెదేపా నాయకుల నిరసనలు..

:- తెదేపా నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**ఆదోని,సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** అసమ్మతి వర్గానికి చెందిన తెదేపా మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు సూరం భాస్కర్‌రెడ్డి,మాన్వి దేవేంద్రప్ప,మైనార్టీ నాయకులు సాదీరవూఫ్,ఫకృద్దీన్ వర్గం వారు శనివారం మేముసైతం బాబు కోసం నిరసన కార్యక్రమం 18వరోజు విన్నూత్నంగా జరిపారు. ఉదయం 12గంటల ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహం నుండి మున్సిపల్ ప్రధాన రోడ్ల గుండా దున్నపోతుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోతో,రెండు గాడిదలకు మంత్రులు అంబటి రాంబాబు,కొడాలి నానిల ఫోటోలు,ఒక బర్రెకు మంత్రి రోజా,సెల్వమణి,కుక్కకు సజ్జల ఫోటోలు పెట్టి నిరసనలు తెలిపారు. బాబుపై అక్రమ అరెస్టు చేశారంటూ సైకో పోవాలి..సైకిల్ రావాలి..అంటు మరిన్ని నినాదాలు నినాదాలు చేశారు. ఈ క్రమంలో కార్యక్రమం ముగిసాక సుమారు 2గంటలపై ప్రాంతంలో తెదేపా సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి,దేవేంద్రప్పలను అనుమతులు లేకుండ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా,రెండు వర్గాలను,వైకాపా శ్రేణులు,తెదేపా శ్రేణులను రెచ్చగొట్టేలా, సిఎం,మంత్రులపై అనుచిత వ్యాఖ్య లు చేస్తూ నిరసనలు తెలిపారని టుటౌన్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కి తీసుకెళ్లారు. ఈ కోణంలో ఇద్దరు సీనియర్ నాయకులపై పోలీస్‌స్టేషన్‌లో దురుసుగా ప్రవర్తించి చేయి చేసుకున్నారని ఆరోపణలు వినిపించాయి. మాజీ ఫుడ్ కమీషన్ మెంబర్ గుడిసె కృష్ణమ్మ ఇరువురితో విషయం తెలుసుకుని సాయంత్రం నుండి రాత్రి వరకు స్టేషన్ ప్రాం గణంలోనే ఉండి విషయం తెదేపా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు.



## పౌరసరఫరాల గోడౌన్ పాయింట్‌ను తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్



**ఆదోని రూరల్,సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** ఆదోని పౌరస రఫరాల గోడౌన్ పాయింట్‌ను శనివారం ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గోడౌన్‌లో ఉన్న రేషన్ నిల్వ మరియు రికార్డ్స్ భద్రత తదిత ర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం కార్డు లబ్దిదారులకు పంపిణీ చేసే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండ చూసు కోవాలని రెవెన్యూ అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల ఉప తహశీల్దార్ వలిభాషా,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ ప్రకాష్ తనిఖీలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నాయి



**నంద్యాల విద్య, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్ పాఠశాలల తనిఖీలు, ఉపాధ్యాయులను దుర్భాషలాడడం, విద్యార్థుల తల్లిదండ్రుల ముందే పలు విధాలుగా విమర్శించడం మూలంగా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే విధంగా ఉండాలి కానీ, నిర్వీర్యం చేసే విధంగా తనిఖీలు చేయడం సబబు కాదని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిలర్ భాస్కర్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. శనివారం విద్యారంగ సమస్యలపై నంద్యాల్లోని బొమ్మలసత్రం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి మోకాళ్ళపై నిరసన వ్యక్తం చేశారు. సబ్‌కమిటీ సభ్యులు వీరేశ్వర్‌రెడ్డి మహమ్మద్ హనీఫ్, హరినాథ్‌గౌడ్, స్వామిరావు, రంగనాయకులు, రాజశేఖర్, రాములమ్మ, శైలజలు పాల్గొన్నారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ కార్యాలయం దగ్గర జిపిఎస్ జీఓ ప్రతులను దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని జిఓనం.117ను రద్దుచేయాలని, 12వ పిఆర్సీ 2023 జూలై నుంచి అమలు చేయాలని 11వ పిఆర్సీ డిఏ బకాయిలు ఏకాలంలో విడుదల చేయాలని, కెజిబివి పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలు చేయాలని, పాఠశాలలకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దస్తగిరి, బాష, జానీబాష, వెంకటరామిరెడ్డి, సంతోష్, ప్రతాప్‌రెడ్డి, మద్దయ్య, విజయభాస్కర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆదరణ చూడలేకే చంద్రబాబు అరెస్టు



మంత్రాలయం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:రాష్ట్ర ప్రజల్లో టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూడలేకే ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినట్లు టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.శనివారం స్థానిక మంత్రాలయంలో టిడిపి నేతలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌పై 32 కేసులు ఉన్నట్లు తెలిపారు.ప్రస్తుతం బెయిల్‌పైఉన్నట్లు చెప్పారు.చంద్రబాబును రాజకీయంగా ఎదర్కొనే దమ్ములేక సిఐడి ద్వారా అక్రమంగా అరెస్టు చేశారన్నారు.చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తాడన్నారు.రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.వైసిపి నాయకుల తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,మల్లికార్జునరెడ్డి,వన్నగ నాగసేనస్వామి,విజయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం - కేసు నమోదు



**బనగానపల్లె,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని క్రిష్ణగిరి గ్రామానికి చెందిన సత్యాల పుష్పావతి(22) అనే యువతి అదృశ్యమైనట్లు హెడ్కా నిస్టేబుల్ ఉమామహేశ్వరయ్య శనివారం తెలిపారు.హెడ్‌కానిస్టేబుల్ తెలిపిన వివరాల మేరకు డిగ్రీ పూర్తిచేసిన సత్యాల పుష్పావతి ఈనెల 28వ తేది మధ్యాహ్నం 3.30 గంటలకు ఇంటి నుండి వెళ్లిపోయిందని, బంధువులు,స్నేహితులు,చుట్టు ప్రక్కల గ్రామాల వద్ద వెతికినా కనపడలేదని,మండలంలోని ఇల్లూరుకొత్తపేట గ్రామానికి చెందిన మాదిగ చింతమాను సోమశేఖర్ పై అనుమానం ఉందని తండ్రి జయచంద్రుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ ఉమామహేశ్వరయ్య తెలిపారు.

## చంద్రబాబు వెన్నంటి నిలుద్దాం... ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం



**కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** బాబు గారికి తోడుగా, ఒక నియంతపై పోరాటం కోసం మేం సైతం రిలే నిరాహారదీక్ష పాణ్యంలో టిడిపి పార్టీ కార్యాలయం నందు పాణ్యం నియోజకవర్గ ఇంచార్జీ గౌరు చరితారెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహారదీక్షకు టిడిపి బిసి సాధికార సిమతి రాష్ట్ర కన్వీనర్, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, సతీమణి టిడిపి 31వ వార్డు ఇంచార్జీ శ్రీశైలజయాదవ్ రిలేనిరాహారదీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వై నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ అనేక రంగాల్లో అనేక విధాలుగా ఈరాష్ట్రాన్ని అభివృద్ధి పరిచి ఒక విధమైన నాయకుడిగా ప్రపంచ దేశాలలో నలుమూలల తెలుగు యువకులని స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ద్వారా అనేక ఉద్యోగాలు కల్పించిన మహానాయకుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తు రాష్ట్రంలో ప్రపంచంలోకూడ ఆయన అక్రమ అరెస్టును నిరసిస్తు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తున్నారు. ఈవైసీపీ నాయకులకు ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధిచెబుదామని ప్రజలు ఆలోచిస్తున్నారని పేర్కొన్నారు.

## సబ్సీడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ఆస్పరి,సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న సబ్సీడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం ఆస్పరిలో స్థానిక వ్యవసాయ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా రైతులకు సబ్సీడీ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతన్నల కోసం పెద్దపీట వేశారన్నారు. గ్రామాల్లో రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఏ ఇబ్బంది లేకుండ వ్యవసాయాధికారుల సలహాలు,సూచనలు అందిస్తున్నారన్నారు. రైతులు వేసిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారన్నారు. రైతులకు రైతుభరోసా, స్పింక్లర్లు సబ్సీడీతో పంపిణీ చేస్తున్నారన్నారు. అలాగే 2023-24కు సంబంధించి పంటలు సాగు చేసుకున్న రైతులు తప్పనిసరిగా పంటనమోదు చేయించుకుని ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఇలా చేస్తేనే పంటలు నష్టపోయినప్పటికీ పరిహారం ప్రభుత్వం అందచేస్తుందన్నారు. కావున ప్రతిరైతు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,ఎంపిపి భర్త రామాంజనేయులు,ఆస్పరి సర్పంచ్ మూలింటి రాధమ్మ,జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,కోకన్వీనర్ పురుషోత్తమ్‌రెడ్డి, సొసైటీ సిఈఓ అశోక్,ఎంపిటిసి రాధాకృష్ణ,నాయుడు, రాజన్న గౌడ్,కౌలుట్ల,ఆలూరు ఏడిఏ సునీత,ఏఓ నరేంద్రకుమార్, వ్యవసాయాధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## దేశం అభివృద్ధిచెందాలంటే
# యువత జాగృతం కావాలి



**కర్నూలు విద్య, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** దేశం అభివృద్ధి చెందాలంటే యువత జాగృతం కావాలి. జరుగుతున్న పరిణామాలపై సంపూర్ణ సమాచారం తెలిసి ఉండాలి. రాజ్యాంగంలోని హక్కులను పొందడం తో పాటు దేశ భద్రతను బాధ్యతగా మసులుకోవడం యువత కర్తవ్యమని బజరంగ్ దళ్ నేతలు గుర్తుచేశారు. దేశంలోని అనేక విషయాలను పూర్వచరిత్రను అవగాహన పరిచి యువతను జాగృతం చేసేందుకోసమే బజరంగ్ దళ్ అధ్వర్యంలో శౌర్య జాగరణయాత్ర చేపడుతున్నామని తెలిపారు. నేడు సమాజంలో భారతీయతపై హిందూత్వంపై అరాచకవాదులు దాడులకు తెగబడుతున్నారు. సనాతన ధర్మాన్ని పెకిలించి వేస్తామని వెకిలిమాటలు మాట్లాడుతున్నారు. అలాంటి అరాచక ఉగ్రమూకలకు తగిన రీతిలో బుద్దిచెప్పేందుకు హిందూ సమాజం సిద్దంగా ఉండాలి. ధర్మరక్షణలో ఎంతటి త్యాగానికైనా బజరంగ్ దళ్ సిద్దమే. హేతువాదులు, లౌకికవాదుల ముసుగులో ధర్మాన్ని కించపరిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు అని విశ్వహిందూ పరిషత్ నేతలు తేల్చిచెప్పారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌ను కలిసి శౌర్యజాగరణ యాత్రకు రక్షణ కల్పించాలని కోరడం జరిగిందన్నారు. దేశంలోని యావత్ యువతను మేల్కొపేందుకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ అధ్వర్యంలో శౌర్య జారగణ యాత్ర చేపడుతున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా నిర్వహించే ఈయాత్రలో భాగంగా దక్షణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపల్లె, ప్రతిజిల్లాలో యాత్ర కొనసాగుతుందన్నారు. ఈనెల 30 నుంచి అక్టోబరు 14 వరకు శౌర్యజాగరణ యాత్ర నిర్వహిస్తామని తెలిపారు. భారతీయం కోసం,సనాతన ధర్మం కోసం పోరాడిన పరాక్రమ వీరుల చరిత్రను నేటి సమాజానికి తెలియజేసి జాగృతం చేస్తామన్నారు. సమావేశంలో బజరంగ్ దళ్ కర్నూలు విభాగ్ కన్వీనర్ నీలి నరసింహ, కర్నూలు జిల్లా కార్యదర్శి భాను ప్రకాష్, బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ రాజేష్, కర్నూలు నగర కమిటీ కన్వీనర్ తెలుగు భగీరథ, సాయిరాంలు పాల్గొన్నారు.

## బాబుకి తోడుగా..
## భువనమ్మకు అండగా..మేముసైతం..!

:- తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు




**ఆదోని,సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి తోడుగా..భువనమ్మకు అండగా.. మేముసైతం..ఉన్నామని తెదేపా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. పట్టణంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద 18వ రోజు నిరసన తెలిపి రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు సంఘీభావంగా శనివారం కమ్మసంఘం అధ్యక్షులు దీప్తి,మురళి,డాక్టర్లు వినయ్,సాంబ,నివాస్, గౌతమ్ నాయుడు,అఖిల్,బసాపురం శేఖర్,బెల్దోన కిష్టప్ప,వెంకట్రాముడు,రఘులు దీక్షలో కూర్చున్నారు. అలాగే బాబుకోసం మేముసైతం అంటూ తెలుగు యువత ఆధ్వర్యంలో అయామ్ విత్ సిబిఎన్ అని అక్షరాల రూపంలో రోడ్డుపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదన్నారు. లక్షలాది మంది విద్యార్థులు శిక్షణ పొందితే దుష్ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. నిరంకుశ పాలన,అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించడం వైసిపి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. బాబు విడుదలయ్యేంతవరకు ఈ పోరాటం ఆగదని ప్రజలంతా మా వెంటే ఉన్నారన్నారు. జగన్ ప్రభుత్వం కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఇది మంచిపద్ధతి కాదన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి,యువ నాయకులు మారుతినాయుడు,సిద్దార్థనాయుడు,తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి,నాయకులు బుద్దారెడ్డి,మాభాష,జయరాం,వాల్మీకి తిమ్మప్ప,రంగస్వామి నాయుడు,లక్ష్మీనారాయణ,బసాపురం రామస్వామి,గోపాల్,సత్యన్న,అరెకల్ రామకృష్ణ,సలకలకొండ ప్రతాప్,శివన్న,దిలీప్‌నాయుడు, రాతన రంగన్న,రామస్వామి,సుబ్బు,సదాపురం శేఖర్,మదిరె వీరేష్,చాగి మల్లి,వీరేంద్ర, బాబునాయుడు,సత్యన్న,సుధాకర్,నాగప్రసాద్,శ్రీధర్,జగదీష్ కుమార్,సత్యరాజు,సూర్యవతి, నాగరాజుచౌదరి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరాలకు ఐఎంఏ సహకారం



**నంద్యాల విద్య, సెప్టెంబ రు 30, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్‌రెడ్డి అధ్వరయంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాల కార్యక్రమాల్లో ఐఎంఏ స్పెషలిస్టు వైద్యులు వైద్యశిబిరాల్లో పాల్గొనేందుకు సిద్దంగా ఉన్నారని ముఖ్యమం త్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డా.గుర్రాల రవికృష్ణ, రాష్ట్ర కోశాధికారి డా.రవీంద్రనాథ్‌లు విన్నవించారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి తాడేపల్లెలోని సిఎం క్యాంపు అఫీసులో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ సమక్షం లోఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రవికృష్ణ ముఖ్యమంత్రితో మాట్లాడుతూ ఏపీలో వైద్య ఆరోగ్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేపట్టారని ఆరోగ్యశ్రీ పరిధిని విస్తృతం చేయడంతో పాటు డా.వైయస్ఆర్ విలేజ్, అర్బన్ క్లినిక్‌లు ఫ్యామిలి డాక్టర్ విధానం, రాష్ట్రంలో నూతనంగా 17 విద్యాకళాశాలలకు శ్రీకారం చుట్టి ఈఏడాది ఐదు వైద్య కళాశాలలు ప్రారంభించి ఆప్రాంత ప్రజలకు సూపర్ స్పెషాలిటి వైద్యసేవలు ప్రజలకు అందించడం అభినందించవిషయం అన్నారు. ఐఎంఏ రాష్ట్రశాఖ తరుపున వైద్యులు ఆసుపత్రుల సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని అందజేయగా ఆ వినతిపత్రాన్ని ఆరోగ్యశాఖ కార్యదర్శి కృష్ణబాబుకు అందజేసి పరిశీలించాలని సూచించారు. ఐఎంఏ అధ్వర్యంలో విజయవాడలో నవంబర్ 22 నుంచి 26 వరకు జాతీయస్థాయి వైద్యులు క్రీడా ఒలంపిక్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు.

## ఆర్‌ఎంపీ వైద్యం వికటించి వ్యక్తి మృతి

పత్తికొండ,సెప్టెంబర్30,ప్రభాతవార్త: పత్తికొండ పట్టణంలో సాయిబాబా గుడి వద్ద ఉన్న ఆర్‌ఎంపీ డాక్టర్ వైద్యం వికటించి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.వివరాల మేరకు పత్తికొండ పట్టణంలో సాయిబాబా గుడి వద్ద ఉన్న ఆర్‌ఎంపీ వైద్యుడు సర్కార్ వద్దకు దేవనకొండ మండలం ఎంకే కొట్టాల గ్రామానికి చెందిన అంగడి రజాక్ ఆయాసం ఉండడంతో వైద్యం కోసం వచ్చాడు.దీంతో ఆర్‌ఎంపీ వైద్యుడు రజాక్‌కు నరానికి ఇంజక్షన్ వేయడంతో స్పృహతప్పి పడిపోయి మృతి చెందాడు. వెంటనే ఆర్‌ఎంపీ డాక్టర్ పోలీసులకు జరిగిన విషయం చెప్పి లొంగిపోయాడు.అలాగే రజాక్ కుటుంబ సభ్యులు ఆర్‌ఎంపీ వైద్యుడు సర్కార్ పై ఫిర్యాదు చేశారు.

## మద్దిలేటిస్వామి ఆలయానికి రూ.6.13లక్షల ఆదాయం

**బేతంచెర్ల,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం రూ.6,13,907ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామచంద్రు డులు శనివారం తెలిపారు .భక్తులు స్వామివారి వివిధ సేవల రూపం లోను,విరాళాల రూపం లోను ఈ మొత్తాన్ని చెల్లించినట్లు వారు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన గిడ్డారెడ్డి భార్య శైలజా నిత్యాన్నదాన సత్రానికి రూ.50వేలు,సుధీర్‌రెడ్డి కుమారుడు క్షితిజ్ ఆలయ అభివృద్ధి కోసం రూ.1.116లక్షల నగదు సమర్పించినట్లు ఈవో,చైర్మన్‌లు తెలిపారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో స్వామివారి ఆలయ పరిసరాలు జనసందోహంగా కనిపించాయి.స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు కోవిడ్-19 నిబంధనలు తప్పక పాటించాలని ఈవో తెలిపారు.

# మెగా జాబ్‌మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే




**బనగానపల్లె,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్‌డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను నిర్వహించారు.మెగా జాబ్‌మేళాను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుల్‌రెడ్డిలు ప్రారంభించారు.అనంతరం డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని,కాటసాని ఓబుల్‌రెడ్డిలను సత్కరించారు.ఈ సందర్భంగా కాటసాని ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ యువత ఏ చిన్న ఉద్యోగ అవకాశాన్ని కూడా చిన్నచూపు చూడకుండా ఆ కంపెనీల్లో మొదట ఉద్యోగం సంపాదించుకోవాలని అనంతరం అంచెలంచెలుగా మనలో ఉన్న స్కిల్‌ను బయటకుతీసి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఇలాంటి చిన్న ఉద్యోగాలు మనకు ఎంతో దోహదపడతాయని చెప్పారు.యువత ఉద్యోగ అవకాశాల వైపు అడుగులు వేయాలని చెప్పారు.బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో తాను ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు మెగా జాబ్‌మేళాను నిర్వహించడం జరిగిందన్నారు.ఆనాడు 1500 మంది ఎంపిక కావడం జరిగిందని అనంతరం మళ్లీ తాను ఎమ్మెల్యే అయిన తరువాత మెగా జాబ్‌మేళాను నిర్వహి ంచడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.నిరుద్యోగులు తమ ఉద్యోగవకాశాల కోసం ఎక్కడికి వెళ్లాలో ఎవరిని కలవాలో అర్థంకాక చాలా మంది ఉద్యోగావకాశాలు పోగొట్టుకున్న సందర్భలు కూడా చాలా ఉన్నాయని అందుకే తాను స్కిల్‌డెవలప్‌మెంట్ ద్వారా 21 కంపెనీలను ఒకేతాటి మీదకు తెచ్చి ఒకేచోట నిరుద్యోగు లకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఒక ప్లాట్‌ఫా రమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నిరుద్యోగులు ఏ చిన్న ఉద్యోగావకాశాన్ని వదులు కోకుండా సద్విని యోగం చేసుకోవాలని ఈ రోజు చిన్న ఉద్యోగస్తుడే అదే కంపెనీకి సీఈవోగా కూడా ఎన్నికైన సందర్భాలు చాలా ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.కాబట్టి నిరుద్యోగులు ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకుండా మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో నంద్యాల జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రతాప్ రెడ్డి,బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత,ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు,యువత పాల్గొన్నారు.

## వృద్ధురాలు అత్యాచార మిస్టరీని చేదించిన స్పెషల్ టీం-డియస్‌పి

### సిఐలు, యస్‌ఐలను అబినందించిన డియస్‌పి



**కోవెలకుంట్ల,సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** పట్టణంలోని ఓ వృద్దురాలు అత్యాచారము చేసిన కేసులు ఎలాంటి పిర్యాదులు అందక పోయిన క్రైం జరిగిన తీరును బట్టి కేవలము 6 రోజుల్లో రిస్కు చేసి అత్యాచార మిస్టరీని చేదించిన అళ్లగడ్డ రూరల్ సిఐ హనుమంతనాయక్, యస్‌లు వెంకటరెడ్డి తిరుపాలు, ప్రతాప్,మౌళాలి, ఒక టీంగా ఏర్పడి మిస్టరీని చేదించి నిందితుని అరెస్టు చేసినందుకు యస్‌పి రఘువీరారెడ్డితో పాటు తాను అబినందిస్తునట్లు డియస్‌పి వెంకట్రామయ్య చెప్పారు. అయన తెలిపిన వివరాల మేర ఉ కోవెలకుంట్ల పట్టణంలోని బసాండు వద్ద 65 సంవత్సరాలు మతిస్థిమితము లేని వృద్దురాలు ఉండగా ఈ నెల 23వతేదిన సుమారు 2,3,గంటల సమయంలో సంజామల గ్రామానికి చెందిన దూదేకులు దస్తగిరి అనే మయాన మృగము బస్టాండు వైపు మోటారు బైకుపై వెళ్లి అక్కడ ఉన్న వృద్దురాలిక మాయ మాటాలు చెప్పారు. సంజామలకు వెళ్లు రస్తా వైపు తీసుకుని వెళ్లి అత్యాచారము చేసి వెళ్లాడని చెప్పారు. అయితే స్థానికుల కొందరు రక్తశ్రావము ఉన్న అవృద్దురాలని అసుపత్రికి తరలించారని చెప్పారు. దీనితో అక్కడ నుండి మా స్థానిక యస్‌ఐ వెంటకరెడ్డికి సమాచారము రావడముతో అమె వద్దకు వెళ్లిన విచారణ చేశారని చెప్పారు.అయితే అసమయంలో కోవెలకుంట్ల సిఐ నారాయణరెడ్డి బదలీ పై వెళ్లడముతో అళ్లగరడ్డ సిఐ హనుమంత నాయక్‌కు కేసు అప్పగించామని చెప్పారు. దీనితోఅయన దొర్నిపాడు, యస్‌ఐ తిరుపాలు, సంజామల యస్‌ఐ ప్రతాప్,కోవెలకుంట్ల యస్‌ఐలు వెంకటరెడ్డి మౌలాలి , అళ్లగడ్డ క్రైం పార్టి సిబ్బంది మాలిక్, లక్ష్మినారాయణ,కోటి, మద్దిలేటి, సుబ్బరాయుడులతో కూడిన టీంలు బృందాలుగా విడి పోయిన అదునిక టెక్నాలజీని ఉపయోగించి ముద్దాయి కోసం గాలి ంపు చేపట్టామని చెప్పారు. దీనితో మా సిబ్బంది ముద్దాయి కోసం జల్లెడ పట్టుతున్న విషయం తెలుసుకున్న నిందితుడు దూదేలకు దస్తగిరి సంజామలలో ఒక ప్రభుత్వం ఉద్యోగి వద్ద లొంగిపోయాడని చెప్పారు. దీనితో అతనిని అరెస్టు చేసికోర్టులో హాజరు పరుస్తున్నట్లు చెప్పారు.అలాగే బదలీపై వచ్చిన బాద్యతలు స్వీకరించిన కోవెలకుంట్ల సిఐ రామానుజులు ఈ కేసులు ఎంతో సహకరించారని చెప్పారు.నిబందన ప్రకారము కోవెలకుంట్ల సిఐ విచారణ చేపట్టాలి కాని అయన రాక ముందే క్రైం జరుగడము అళ్లగడ్డ సిఐ హనుమంత నాయక్‌తో విచారణ కొనసాగించామని చెప్పారు. అయిన కూడా రామానుజులు ఈకేసులో ఎంతో సహకరించారని డియస్‌పి చెప్పారు. అందుకే ఈ కేసులు మిస్టరీని ఇంత తక్కువ సమయంలో చేదించిన మాటీం సభ్యులను యస్‌స్ రఘువీరారెడ్డితో తాను కూడా వీరిని అబినందిస్తున్నట్లు చెప్పారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన వైద్యం



**తుగ్గలి,సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** అనారోగ్యంతో భాదపడే వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో మెరుగైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు మునిరెడ్డి,సచివాలయ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి,ఎంపిటిసి జల్లా సుంకన్న,తుగ్గలి వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్‌లు ఘనస్వాగతం పలికారు. అనంతరం వైద్యులచే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలందరికి ఉచితంగా వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని గ్రామస్థాయిలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే వైద్యసిబ్బంది,వాలంటీర్ ప్రతి గడపకు వెళ్లి అనారోగ్యంతో భాదపడుతున్న వారి వివరాలను నమోదు చేసుకుని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. దేశచరిత్రలో మనుపెన్నడు ఎరుగనిరీతిలో ప్రజారోగ్యం కోసం సిఎం జగన్ తీసుకున్న నిర్ణయం ఒక సువర్ణ అధ్యాయమని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవి,డిప్యూటీ తహశీల్దార్ నిజా ముద్దీన్,ఎంపిడిఓ సావిత్రి,వైద్యాధికారులు ప్రవీణ్‌కుమార్,హరిత, పవన్ కుమార్,వాసు,స్థానిక వైసిపి నాయకులు నునసరాల గోపాల్‌రెడ్డి,డాక్టర్ రంగారెడ్డి,ప్రతాప్‌రెడ్డి, రమణారెడ్డి,లాలూ అశోక్,లింగనేనిదొడ్డి గిడ్డయ్య,రావ రాంజనేయులు,మండల కన్వీనర్ జిట్టా నాగేష్,సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు,తుగ్గలి మోహన్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి,మైనార్టీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ టిఎండి హుసేని,పెండేకల్ అట్లా గోపాల్‌రెడ్డి,ఎర్రగుడి రామచంద్రారెడ్డి,రాతన మోహన్‌రెడ్డి,నాగభూషణం రెడ్డి,రాంకొండ సుధాకర్‌రెడ్డి,మారెళ్ల రాజశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి,లింగన్న,మద్దిలేటి,విష్ణువర్ధన్‌రెడ్డి,చెన్నంపల్లి రంజాన్,విఆర్‌ఓ భార్గవ్,పంచాయతీ సెక్రటరీలు రామాంజనేయులు,వెంకటేశ్వర్లు,వైద్య సిబ్బంది,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డితోనే ఇంటింటా సంక్షేమం



**గడివేముల, సెప్టెంబర్30, ప్రభాతవార్త ;** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి నిరుపేద గడపకు సంక్షేమ ఫలాలు తలుపు తడుతున్నాయని, తద్వారా పేదల జీవన ప్రమాణస్థాయి మెరుగుపడిందని నాలుగున్నర సంవత్సరాల కాలంలో పేదలకుసంక్షేమ పథకాలు అందించి వారి అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బిలకల గూడూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జెడ్పీటీసీ చైర్మన్ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ శివరామిరెడ్డి, సొసైటీ చైర్మన్ పోగుల చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గజమాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కులమతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించి పేదలను ఆర్థికంగా అభివృద్ధికి కృషి చేసిన సంక్షేమ ప్రదాత జగన్‌మోహన్‌రెడ్డి అని మరోసారి గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ శివరామిరెడ్డి, సొసైటీ చైర్మన్ పోగుల చంద్రశేఖర్‌రెడ్డి, గని మేఘనాథ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కాలునాయక్, మండల నాయకులు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ పూజలు



**మహానంది సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంధ్వీరున్ని స్వామి సన్నిధికి ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి కుటుంబ సమేతంగా ఆలయ దర్శనానికి వచ్చిన వారికి ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల అశ్వీరవచనం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ వేదపండితులు నాగేశ్వరశర్మ తదితరులున్నారు.

## పేదోడికి పెద్ద సహాయం జగనన్న ఆరోగ్య సురక్ష

:- ఆలూరు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్

**ఆలూరు,సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** పేదోడికి పెద్ద సహాయం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని ఆలూరు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్ అన్నారు. శనివారం ఆలూరు పట్టణంలో 1వ సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆలూరు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్‌తో పాటు తహశీల్దార్,ఎంపిడిఓ,ఈఓపిఆర్‌డిలు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యులు ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి ఏరూరు శేఖర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సిఎం జగన్ ప్రారంభించారన్నారు. దీంతో వైద్య సిబ్బంది రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన చికిత్సలు అందిస్తున్నారన్నారు. అనారోగ్యంతో వచ్చిన పేదప్రజలకు వైద్య సహాయం అందించి పంపాలని సూచించారు. సహాయం అందించిన తర్వాత ప్రజలకు పౌష్టికాహారం కూడా అంగన్‌వాడి సిబ్బంది ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు,హెడ్ నర్సులు,ఏఎన్ఎం,ఆశాలు,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు పాల్గొన్నారు.

